జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం | 16 | ఫిబ్రవరి | 2026 ◆ పేజీలు : 4



## మానవత్వం చాటుకున్న ఇల్లందు డిఎస్పి

♦ రోడ్డు ప్రమాదంలో గాయాలైన వారిని ఆస్పత్రికి తరలింపు



**టేకులపల్లి, ఫిబ్రవరి 15, ప్రజాజ్యోతి:** మండలంలోని రోళ్లపాడు అటవీప్రాంతంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని కొత్తగూడెం నుండి ఇల్లందుకు స్కూటీ పై వస్తున్న ఇద్దరు వ్యక్తులు గాయాలతో రోడ్డుపై పడి ఉండగా ఆదివారం బందో బస్తు ఏర్పాట్లు పరిశీలించి ఇల్లందు కు వస్తున్న ఇల్లందు డీస్పీ యు వెంకన్న బాబు మానవత్వం చాటుకున్నారు. రోడ్డుపై గాయాలతో పడి ఉన్న ఇరువురిని చూసి తన వాహనం అపి వెంటనే 108కు ఫోన్ చేసి వారిని స్వయంగా డిఎస్పి క్షతగాత్రులను 108 వాహనంలో ఎక్కించి ఇల్లందు ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. ప్రస్తుతం వారిలో ఉప్పాలి ప్రసాద్ కు కాలు, చెయి విరిగిపోయిందని, తలకు గాయాలయ్యాయి. జాగంటి ప్రసాద్ కు స్వల్ప గాయాలతో పాటు కాలు, చేతులు విరిగడంతో మెరుగైన వైద్యం కొరకు ఖమ్మం తరలించారు.






● ఉత్కంఠ రేపుతున్న వైనం ● క్యాంపులో 21 మంది కౌన్సిలర్లు ● ఇద్దరు స్వతంత్రులు కూడా ● రేసులో నలుగురు పేర్లు ● ప్రధానంగా ఇద్దరివైపే ● ఏ ప్రతిపాదికన చైర్మన్ ను ఎంపిక చేస్తారో ● నేడే చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపిక

# మున్సిపల్ చైర్మన్ పీఠం... ఎవరిని వరించేనో ..?

ఇల్లందు మున్సిపల్ చైర్మన్ పీఠం ఎవరిని వరిస్తుందో నన్న ఉత్కంఠ నెలకొంది. మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన వారికి ఇస్తారా.. ఎన్నికల సమయంలో, అంతకంటే కొద్దిగా ముందు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి ఇస్తారా అనేది స్పష్టత రావాల్సి ఉంది. ఇల్లందు మున్సిపల్ చైర్మన్ బీసీ మహిళకు కేటాయించారు. మున్సిపాలిటీలో ప్రస్తుతం 8 మంది బీసీ మహిళ కౌన్సిలర్లు ఉన్నారు. ఈ నెల 15వ తేదీ రాత్రి వరకు చైర్మన్ తో పాటు వైస్ చైర్మన్ ఎంపిక పూర్తి చేసి హైదరాబాద్ క్యాంపుకు వెళ్లిన 21 మంది కౌన్సిలర్లు నేరుగా మున్సిపల్ కార్యాలయంలో జరిగే చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికకు రానున్నారు. ఏది ఏమైనా ఇల్లందు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎవరనేది తెలియాలంటే మరి కొన్ని గంటలు వేచి ఉండాల్సిందే.

● ఇల్లందు, ప్రజాజ్యోతి

2 లో..

## కోరిన కోర్కెలు తీర్చే భోళా శంకరుడు..!

కోరిన కోర్కెలు తీర్చే భోళా శంకరుడు..!

♦ శివ దర్శనానికి బారు లుతీరిన భక్తులు
♦ తూర్పు ముఖమున గోదావరి నది ప్రవహించడం విశేషం
♦ భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు




**పినపాక, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి ):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పినపాక మండల వ్యాప్తంగా చింతల బయ్యారం, సీతంపేట, జానంపేట, దుగినేపల్లి, గొట్టెల్ల శివాలయాల్లో

2 లో...

## వైభవంగా తేగడలో మహాశివరాత్రి వేడుక

### భక్తులతో కిక్కిరిసిన ఆలయం



**చర్ల, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):** చర్ల మండలంలో ఆదివారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని తెగడ గ్రామంలో గల శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి ఆలయంలో మహాశివరాత్రి పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం నాలుగు గంటల నుండి మండల ప్రజలు మహాశివరాత్రి సందర్భంగా పూజ కార్యక్రమాలు నిర్వహించుకొనుటకై ఆలయానికి చేరుకోవటంతో భక్తులతో ఆలయం కిక్కిరిసినది ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాలతో

మిగతా 2 లో...

## కోరిన కోర్కెలు తీర్చే భోళా శంకరుడు..!



(మొదటి పేజీ తరువాయి...)

భక్తులతో కిటకిటలాడాయి. హర హర మహాదేవ..శంభోశంకర..ఓం నమ:శివాయ అంటూ శివనామస్మరణతో ఆలయాలు మారుమోగాయి. శివపార్వతులను పట్టు వస్త్రాలతో అలంకరించారు.ఆలయ ప్రాంగణంలో చలువ పందిళ్ళు వేశారు. కళ్యాణ మండపాన్ని పచ్చిపూలతో అలంకరించారు. భక్తులు తెల్లవారుజాము నుంచే ఆలయాలకు తరలివచ్చి శివపార్వతులను దర్శించుకున్నారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తులు నిష్టగా ఉపవాస దీక్షలు చేపట్టారు.ఉదయం నుంచి సాయంత్రం వరకు శివపార్వతులను స్మరిస్తూ ఉపవాసం చేస్తారు.గోదావరి తీరాన స్నానమాచరించే భక్తుల కోసం మహిళలకు స్నాన ఘట్టాలు ఏర్పాటు చేశారు.ఆధ్యాత్మికత ఉట్టిపడేలా శివార్చన జరిగింది. సాయంత్రం పలు రకాల పండ్లు సేవించి ఉపవాసాన్ని విడవనున్నారు. రాత్రంతా జాగారం చేస్తూ పరమశివున్ని స్మరించుకున్నారు.పవిత్ర గౌతమి గోదావరి తీరాన తూర్పు ముఖమున గోదావరి నది ప్రవహించడం విశేషం. ఉదయించే సూర్య కిరణాలు వెండి నాగుపడగల శివలింగాన్ని తాకుతూ ప్రసరిస్తాయి.ముఖ్యంగా చింతల బయ్యారం గ్రామంలో గోదావరి నది తీరాన పురాతన కాలంనాటి చారిత్రకమైన స్వయంభుగా వెలసిన శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి ఆలయంలో భక్తులు వేల సంఖ్యలో తిలకించారు. తెల్లవారిజామున 4 గంటల నుంచి ఆ పరమశివుని దర్శించుకునేందుకు శివాలయంలో భక్తులు క్యూ లైన్లుకట్టారు. శంభో శంకర అంటూ మహా శివుడిని దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేయించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయాల వద్ద పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చినప్పటికీ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ వారు అన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యంగా చింతల బయ్యారం శివపార్వతుల సన్నిధిలో భక్తుల తాకిడి ఎక్కువగా కనిపించించి.

## వైభవంగా తేగడలో మహాశివరాత్రి వేడుక



(మొదటి పేజీ తరువాయి...)

ఆలయం శివనామ స్మరణతో ప్రతిధ్వనించింది. మహా శివరాత్రి పర్వదినమున కైలాసనాధుని కరుణాకటాక్షాలను పొందేందుకు భక్తులు బారులు తీరారు. చర్ల మండలంలో మహాశివరాత్రి పర్వదినమున తేగడలో అత్యంత వైభవంగా జాతర ప్రతి ఏటా నిర్వహిస్తూ ఉన్నారు. ఈ జాతరకు చర్ల మండల ప్రజలే కాకుండా సరిహద్దు రాష్ట్రాలైన చత్తీస్గడ్, ఒరిస్సా ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. ఈ సందర్భంగా తెగడ శ్రీ భద్రకాళి సమేత వీర భద్ర స్వామి వారి ఆలయ అర్చకులు భాను ప్రకాష్ మాట్లాడుతూ మహాశివ రాత్రి పురస్కరించుకొని పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని ఆదివారం ఉదయం అయిదు గంటల 30 నిమిషాలకు స్వామివారికి మేలుకొలుపుతో పల్లకి సేవలో నదీ తీరంలో నమక చమక సహిత రుద్రాభిషేక కార్యక్రమాన్ని నిర్వహిస్తామని రుద్రాభిషేకం అనంతరం లింగాల, గొమ్ముగూడెం , మేడివాయి గ్రామాల మీదుగా స్వామి వారిని ఊరేగింపు చేస్తూ తిరిగి సాయంత్రం స్వామివారు తెగడ ఆలయానికి చేరుతారని చేరిన తరువాత అఖండ దీప స్థాపన కార్యక్రమం నిర్వహిస్తామని సాయంత్రం 6 గంటల నుండి మొదటి సుంకు కార్యక్రమం జరపబడుతుందని విశేషాలంకారం తర్వాత రాత్రి 8 గంటల నుండి స్వామి వారి దర్శనం మండలంలోని భక్తజన సందోహానికి కల్పిస్తారని రాత్రి 12 గంటలకు రెండు సుంకు ప్రారంభమై అనంతరం నారసాల పాగోళ్ళ సంబరం అత్యంత వైభవంగా నిర్వహించి అర్ధరాత్రి రెండు గంటలకు తేగడ గ్రామంలో వీర ప్రభలతో పల్లకితో ఊరేగింపుతూ ఆలయ ప్రవేశం చేస్తారని అన్నారు . సోమవారం ఉదయం ఎనిమిది గంటల నుండి శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించబడుతుందని ఈ పూజా కార్యక్రమాలకి మండలంలోని భక్తజనులు అత్యధిక సంఖ్యలో పాల్గొని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి ఆశీస్సులు పొందాలని కోరారు.









- ఉత్కంఠ రేపుతున్న వైనం
- క్యాంపులో 21 మంది కౌన్సిలర్లు
- ఇద్దరు స్వతంత్రులు కూడా
- రేసులో నలుగురు పేర్లు
- ప్రదానంగా ఇద్దరివైపే
- ఏ ప్రతిపాదికన చైర్మన్ ను ఎంపిక చేస్తారో
- నేడే చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపిక

# మున్సిపల్ చైర్మన్ పీఠం...

# ఎవరిని వరించేనో..?

**ఇల్లందు మున్సిపల్ చైర్మన్ పీఠం ఎవరిని వరిస్తుందో నన్న ఉత్కంఠ నెలకొంది. మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన వారికి ఇస్తారా.. ఎన్నికల సమయంలో, అంతకంటే కొద్దిగా ముందు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి ఇస్తారా అనేది స్పష్టత రావాల్సి ఉంది. ఇల్లందు మున్సిపల్ చైర్మన్ బీసీ మహిళకు కేటాయించారు. మున్సిపాలిటీలో ప్రస్తుతం 8 మంది బీసీ మహిళ కౌన్సిలర్లు ఉన్నారు. ఈ నెల 15వ తేదీ రాత్రి వరకు చైర్మన్ తో పాటు వైస్ చైర్మన్ ఎంపిక పూర్తి చేసి హైదరాబాద్ క్యాంపుకు వెళ్లిన 21 మంది కౌన్సిలర్లు నేరుగా మున్సిపల్ కార్యాలయంలో జరిగే చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికకు రానున్నారు. ఏది ఏమైనా ఇల్లందు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎవరనేది తెలియాలంటే మరికొన్ని గంటలు వేచి ఉండాల్సిందే.**

● ఇల్లందు, ప్రజాజ్యోతి

ఇల్లందు మున్సిపల్ చైర్మన్ పీఠం ఎవరిని వరిస్తుందోనన్న ఉత్కంఠ నెలకొంది. మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన వారికి ఇస్తారా.. ఎన్నికల సమయంలో, అంతకంటే కొద్దిగా ముందు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి ఇస్తారా అనేది స్పష్టత రావాల్సి ఉంది. ఇల్లందు మున్సిపల్ చైర్మన్ బీసీ మహిళకు కేటాయించారు. మున్సిపాలిటీలో ప్రస్తుతం 8 మంది బీసీ మహిళ కౌన్సిలర్లు ఉన్నారు. రెండవ వార్డు దొడ్డ కిరణ్ మిత్ర, నాలుగో వార్డు మహమ్మద్ కుష్బూ, ఐదో వార్డు చిల్లా విజయ భారతి, ఆరవ వార్డు రాధ కమల్ కోరి, ఎనిమిదవ వార్డు రేఖ స్వరూప, తొమ్మిదో వార్డు గందె పద్మ, 15వ వార్డు సోనీ భాయి కోరి, 23వ వార్డు కొండపల్లి సరిత లు ఉన్నారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుండి 23వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా పోటీ చేసిన కొండపల్లి సరిత పేరు జోరుగా ప్రచారం జరిగింది. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ –19, బిఆర్ఎస్–3, స్వతంత్రులు ఇద్దరు విజయం సాధించారు. ఈనెల 14వ తేదీ ఉదయం కాంగ్రెస్ పార్టీకి చెందిన 19 మంది కౌన్సిలర్లతోపాటు 1, 22 వార్డుల స్వతంత్ర కౌన్సిలర్లు షేక్ సైదుమియా, కొర్లపాటి శివ కిరణ్ లు మొత్తం 21 మంది కౌన్సిలర్లు హైదరాబాద్ క్యాంపుకు తరలి వెళ్లారు. కానీ ప్రస్తుత రాజకీయ సమీకరణ నేపథ్యంలో కొండపల్లి సరితతో పాటు దొడ్డ కిరణ్ మిత్ర, రేఖ స్వరూప, గందే పద్మ, చిల్లా విజయ భారతి పేర్లు తెరమీదకు వచ్చాయి. ఈనెల 14వ తేదీ రాత్రి నుండి కొండపల్లి సరిత వినిపించడం లేదనే సమాచారం. ఇల్లందు చైర్మన్ కు భారీగా ఆశావాహులు వారి స్థాయిలో తీవ్ర ప్రయత్నాలు మొదలుపెట్టినట్లు తెలుస్తుంది.

చైర్మన్ బీసీ మహిళ కావడంతో వైస్ చైర్మన్ ను పురుషులకు కేటాయిస్తారా లేక దానిని కూడా మహిళలకే కేటాయిస్తారా అనేది స్పష్టత రావాల్సి ఉంది. చైర్మన్ కోసం నలుగురు పేర్లు వినిపిస్తున్నప్పటికీ ప్రధానంగా దొడ్డ కిరణ్ మిత్ర, రేఖ స్వరూప ఇద్దరి వైపే ఎక్కువగా మొగ్గుచూపుతున్నట్లు సమాచారం. కానీ కొండపల్లి సరిత మాత్రం గతంలో కౌన్సిల్లో కౌన్సిలర్గా కొనసాగిన అనుభవం ఉన్నప్పటికీ దానిని పరిగణలోకి తీసుకోలేదని అందువల్లనే ఆమెను ఆ లిస్టులో నుండి తప్పించినట్లు ప్రచారం జరుగుతుంది. ఇక రెండో వార్డు కౌన్సిలర్ దొడ్డ కిరణ్ మిత్ర విద్యావంతురాలు కావడం, ప్రస్తుతం ఇల్లందులో ఓ ప్రముఖ పాఠశాలలో ప్రైవేటు ఉపాధ్యాయులుగా పనిచేస్తుండడం కొంత అనుకూలంగా మారే అవకాశాలు ఉన్నాయని తెలుస్తుంది. ఎనిమిదో వార్డు కౌన్సిలర్ రేఖ స్వరూప రవిశంకర్ కూడా ఇంటర్ వరకు చదువుకోవడం కొంత రాజకీయాల పట్ల ఆసక్తిగా ఉండడం పట్లనే ఆమెకు అవకాశం ఉందని సమాచారం. 9, 5 వార్డు కౌన్సిలర్లు గందె పద్మ, చిల్లా విజయభారతి పేర్లు కూడా వినిపిస్తున్నప్పటికీ వాటిని పరిశీలనలోకి తీసుకుంటారా లేక 2,8 వార్డు కౌన్సిలర్ల వైపే మొగ్గుచూపి వారిలో ఒకరిని ఫైనల్ చేస్తారా అనేది తెలియాల్సి ఉంది. కాంగ్రెస్ పార్టీ జెండా మోస్తూ గత ప్రభుత్వ హయాంలో ఇబ్బందులు పడిన వారికి ప్రాధాన్యత ఇస్తే బాగుంటుందని దిశగా కొంత ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తుంది. అదే జరిగితే రెండవ వార్డ్ కౌన్సిలర్ దొడ్డ కిరణ్ మిత్ర చైర్మన్ గా ఖరారు అయ్యే అవకాశాలు లేకపోలేదు. దొడ్డ కిరణ్ మిత్ర భర్త ప్రస్తుతం ఇల్లందు పట్టణ అధ్యక్షునిగా కొనసాగుతున్నాడు. ఒకవేళ ఎనిమిదో వార్డు కౌన్సిలర్ను కలరు చేస్తారా అనేది కూడా స్పష్టత రావాల్సి ఉంది. చివరకు ఏ ప్రాతిపదికన ఇల్లందు మున్సిపల్ చైర్మన్ ను ఫైనల్ చేస్తారని పట్టణ ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఒకవేళ ముందుగా ప్రచారం జరిగిన కొండపల్లి సరిత ను మరల తెరమీదకు తీసుకొచ్చి చైర్మన్ చేసే అవకాశం లేకపోలేదు. ఇక మున్సిపల్ వైస్ చైర్మన్ ను కూడా మహిళకే కేటాయిస్తారా లేక పురుషులను ఖరారు చేస్తారా అనేది తెలియాల్సి ఉంది. మున్సిపల్ వైస్ చైర్మన్ మహిళకు ఇస్తే ఎవరికి ఇస్తారని, పురుషులకైతే ఎవరిని ఖరారు చేస్తారు అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఈ నెల 15వ తేదీ రాత్రి వరకు చైర్మన్ తో పాటు వైస్ చైర్మన్ ఎంపిక పూర్తి చేసి హైదరాబాద్ క్యాంపుకు వెళ్లిన 21 మంది కౌన్సిలర్లు నేరుగా మున్సిపల్ కార్యాలయంలో జరిగే చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికకు రానున్నారు. ఏది ఏమైనా ఇల్లందు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎవరనేది తెలియాలంటే మరికొన్ని గంటలు వేచి ఉండాల్సిందే.

## మునగాకు వల్ల ముఖ్యమైన ప్రయోజనాలు

మునగాకు (Moringa leaves) పోషకాల గని, దీనిని 'సూపర్ ఫుడ్' అని పిలుస్తారు. ఇందులో విటమిన్లు (A, C, B6), ఖనిజాలు (కాల్షియం, ఐరన్, పొటాషియం), యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇది రోగనిరోధక శక్తిని పెంచడం, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడం, జీర్ణక్రియను మెరుగుపరచడం, గుండె ఆరోగ్యానికి, కళ్ళకు మరియు ఎముకల బలానికి చాలా మంచిది.

**పోషకాల గని:** మునగాకులో విటమిన్ A, C, B6, ప్రోటీన్, కాల్షియం, పొటాషియం మరియు ఇనుము వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి.

**రోగనిరోధక శక్తి పెంపు:** ఇది శరీర రోగనిరోధక శక్తిని పెంచడంలో, ఇన్ ఫెక్షన్ లను తగ్గించడంలో సహాయపడుతుంది.



**మధుమేహ నియంత్రణ:** రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడంలో మునగాకు సహాయపడుతుంది.

**జీర్ణక్రియ మెరుగుదల:** ఇందులో ఉండే అధిక డైటరీ ఫైబర్, మలబద్ధకాన్ని నివారించి జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది.

**గుండె ఆరోగ్యం & బీపీ:** అధిక రక్తపోటు మరియు కొలెస్ట్రాల్ ను తగ్గించి, గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది.

**ఎముకల బలం & కంటి చూపు:** కాల్షియం మరియు ఫాస్పరస్ వల్ల ఎముకలు దృఢపడతాయి, విటమిన్ A వల్ల కంటి చూపు మెరుగుపడుతుంది.

**యాంటీ ఇన్ఫ్లమేటరీ:** శరీరంలో వాపులు, నొప్పులను తగ్గించే గుణం ఉంది.

**వినియోగించే విధానం:** మునగాకును కూరగా, పప్పులో, వేపుడుగా, లేదా పొడి గా చేసుకుని అన్నం, జొన్నరొట్టె వంటి వాటితో తీసుకోవచ్చు. నిరంతర దగ్గు/జలుబుకు మునగాకు కారం పొడి నెయ్యితో మంచిది.

# టేకులపల్లిలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

**టేకులపల్లి,ఫిబ్రవరి 15, ప్రజాజ్యోతి:** శివ నామస్మరణతో టేకులపల్లి మండలంలోని టేకులపల్లి శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవాలయంలో సోమలింగేశ్వర స్వామి,కొండగులబోడు గుట్టపై వెలిసిన వీరభద్ర స్వామి భద్రకాళి ఆలయం, గంగారం పంచాయతీ సిద్ధారం నందులగుట్ట అడవిలో వెలిసిన సోమలింగేశ్వర స్వామి, కొప్పురాయిలోని శ్రీస్వర్ణలింగేశ్వర మల్లన్న స్వామి దేవాలయంలో శివపార్వతుల కల్యాణ మహోత్సవలను ఆయా ఆలయ కమిటీ నిర్వాహకులు,మండల ప్రజలు మహా శివరాత్రి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. టేకులపల్లి మండల కేంద్రంలోని శ్రీ భవాని శంకర స్వామి సహిత



శ్రీ గోవింద మాంబా సమేత పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయం, పలు ఆలయాల్లో ఆదివారం మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా తెల్లవారుజాము నుంచి రుద్రాభిషేకములు, వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం, రాత్రి శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. శివాలయాలలో ఉదయం నుంచే భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే ఆలయాల ఎదుట భక్తులు బారులు తీరి స్వామివారిని దర్శించుకుని పునీతులయ్యారు. టేకులపల్లి మండల కేంద్రంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ కమిటీ అధ్యక్షులు తౌడోజు బిక్షమయ్య, ప్రధాన కార్యదర్శి నోముల భాస్కరాచారి, ధర్మపురి శ్రీనివాసచారి, కటుకోజ్వాల సురేష్ ,ఉరిమెళ్ళ యాదాచారి, చంద్రగిరి రాధాకృష్ణ, బౌరోజు బిక్షమయ్య, చిలకమర్రి రామకృష్ణ,నోముల భాను చందర్, పర్వతం ఉపేంద్రచారి, గజ్జెల రామ్మోహనచారి, గుంతో జు కృష్ణ , తౌడోజు వెంకన్న, వజ్రాల బ్రహ్మయ్య, గద్దోజు రమేష్,జూకంటి వి రాచారి, తౌడోజు మణికంఠ, టేకులపల్లి బ్రహ్మం గారి దేవాలయ అర్చనలు మంతోజు పవన్ కుమార్ పాల్గొన్నారు.

## మోతే గడ్డపై మార్మోగిన శివనామ స్మరణం

- భక్తులతో పోటెత్తిన మోతే వీరభద్రుని ఆలయం
- గోదావరి తీరంలో పోటెత్తిన భక్తజనం







**బూర్గంపహాడ్, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి ):** కాకతీయ కాల ఘనచరిత్ర కలిగిన పురాతన ఆలయమైన మోతే శ్రీభద్రకాళి సమేత వీరభద్రుని ఆలయంతో పాటు మండలవ్యాప్తంగా బూర్గంపహాడ్, నాగినేనిప్రోలు రెడ్డిపాలెం, మోరంపల్లి బంజర గ్రామాల్లో శైవక్షేత్రాలు ఆదివారం మహాశివరాత్రి పర్వదినాన భక్తులతో పోటెత్తాయి. శివరాత్రి సందర్భంగా ఆలయాల పరిసర ప్రాంతమైన గోదావరి తీరం భక్తజనంతో జాతరను తలపించింది. మహా శివరాత్రిని పురస్కరించుకుని మోతే వీరభద్రుని ఆలయానికి మండల పరిసర ప్రాంతాల నుంచి భక్తులు తెల్లవారుజామునుంచే ఆలయానికి తరలివస్తుండటంతో గోదావరి నదీతీరం జనంతో నిండిపోయింది. కాగా భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ నిర్వాహకులు నాటు పడవలు ఏర్పాటుచేసి నది అవతలి ఒడ్డుకు భక్తులను తరలించారు. నాటుపడవల ద్వారా భక్తులను తరలించినప్పటికీ వారి భద్రత దృష్ట్యా ఎలాంటి సేఫ్టీ జాకెట్లు ఇవ్వకపోవడంతో కొందరు భక్తులు నిర్వాహకుల తీరుపై మండిపడ్డారు. ఆ తర్వాత భక్తులు గోదావరి నదీతీరంలో పుణ్యస్నానాలు ఆచరించి శ్రీభద్రకాళి సమేత వీరభద్రస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆ ఆలయానికి వెళ్లాలంటే గోదావరి తీరంలో ఇసుకలో కొంత దూరం నడిచివెళ్లి అక్కడ బోటు సహాయంతో అవతలి వైపు ఉన్న ఆలయం వద్దకు చేరుకోవాల్సి ఉండటంతో అలా భక్తులు ఇసుకలో నడిచి వెళ్లి స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల తాకిడి ఎక్కువగా ఉండటంతో ఆంధ్రా చింతలగూడెం, చెన్నంపేట నుంచి మరో దారిలో భక్తులు నడిచి వచ్చి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ ఆలయంలో స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, విశేషఅర్చన, మహారుద్రాభిషేకం, మహాబిళ్వార్చన, రాత్రి 10.30 నుంచి తెల్లవారుజామున 4 గంటల వరకు శ్రీభద్రకాళి సమేత వీరభద్ర స్వామికి కల్యాణాన్ని కల్యాణమండపంలో అర్చకులు వేదమంత్రాల నడుమ వైభవంగా నిర్వహించారు. అయితే ఆలయానికి వచ్చిపోయే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయకమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేయగా ఎస్సైలు మేడా ప్రసాద్, నాగభిక్షం బందోబస్తు ఏర్పాటుచేశారు.ఆలయాన్ని భద్రాచెలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట, ఐటీడీఏ పీవో రాహుల్, తహశీల్దార్ కేఆర్కే ప్రసాద్, ఎంపీడీవో జమలారెడ్డి, ఎంపీవో బాలయ్య, తాళ్లూరి ట్రస్టు చైర్మన్ పంచాక్షరయ్య, ఆలయ ఈవో శేషయ్య, మాజీ జడ్పీటీసీ దంపతులు శ్రీలత, రామకొండారెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, ఇరవెండి మాజీ ఎంపీటీసీ వల్లూరిపల్లి వంశీకృష్ణ, సర్పంచ్ పోతునూరి సూరమ్మ, కార్యదర్శి సావిత్రి, ఇతర పార్టీలకు చెందిన నాయకులు దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## బంజారాలకు స్ఫూర్తి ప్రదాత సేవాలాల్

- బంజారా నాయకులు రాజేష్ బికోజి





**గుండాల. ఫిబ్రవరి 15. ప్రజాజ్యోతి:** బంజారా గిరిజనులకు స్ఫూర్తి ప్రదాత సంత్ సేవాలాల్ మహారాజ్ అని నంగారా బేరి రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్ బంజారా నాయకులు బికోజి నాయక్ లు అన్నారు ఆదివారం గుండాల మండల కేంద్రంలో సంతు సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి సందర్భంగా ర్యాలీ నిర్వహించారు రోలగడ్డ తండ మీదగా నరసాపురం తండా గుండాల తండా మీదగా ర్యాలీ నిర్వహించి ఉండాలి మండల కేంద్రంలో ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించిన అనంతరం ర్యాలీని ఉద్దేశించి ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడారు సంత సేవాలాల్ బంజారా జాతిఖ్యాతిని పెంచారని అన్నారు. బంజారా సంస్కృతి సాంప్రదాయాలకు ఆయనే ఆదర్శమని బంజారా చరిత్ర ఆచార సాంప్రదాయాలు ఆయన చూపిన బాటేనని వారు పేర్కొన్నారు ప్రపంచం నలుమూలల ఉన్నబంధులను ఏకతాటి పైకి తెచ్చి వలసలు వెళ్లకుండా స్థిర నివాసం ఉండేలా తండాలను నిర్మించడానికి కృషి చేశాడని ఆయన కృషిని ఎన్నటికీ మరువలేమన్నారు బంజారా గిరిజనుల జీవితాలకు వెలుగునిచ్చిన గొప్ప సంస్కర్తగా గుర్తింపు పొందారని సేవాలాల్ చేసిన కృషిని త్యాగాన్ని బంజరులు ఎన్నటికీ మర్చిపోరా అన్నారు బంజారా సమాజానికి సేవలాల్ మహారాజ్ ఆధ్యాత్మిక నాయకుడని ఆయన బాటలో బంజారాలంతా నడవాలి అన్నారు ఈ కార్యక్రమంలో రోల్లగడ్డ సర్పంచ్ భూక్య మంగమ్మ బానోత్ వీరన్న రొల్లగడ్డ నరసాపురం గుండాల తండా పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## శివునికి పూజలు చేసిన దండు సారయ్య



**ఇల్లందు, ఫిబ్రవరి 15, ప్రజాజ్యోతి:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఖమ్మం జిల్లా సింగరేణి మండలం పొలంపల్లి కోటిలింగాల శివాలయంలో ఆదివారం 13వ వార్డు కౌన్సిలర్, శివశక్తి దండు సారయ్య (సారిక చౌదరి ) శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇల్లందు పట్టణ ప్రజలతోపాటు 13వ వార్డు ఆర్ అండ్ ఆర్ కాలనీ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ శివుడిని కోరారు. 13వ వార్డు ప్రజల ఆశీస్సులతో తాను కౌన్సిలర్ గా విజయం సాధించడం జరిగిందని పేర్కొన్నారు.

## ఘనంగా సేవాలాల్ మహారాజ్ 287 జయంతి వేడుకలు





**టేకులపల్లి,ఫిబ్రవరి15, ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలో గోలియా తండలోని శ్రీశ్రీశ్రీ సంతు సేవాలాల్ దేవాలయం, తూ ర్పు సేవాలాల్ మహారాజ్ గుడిలో బంజారాల ఆరాధ్య సద్గురు సంతు శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను సేవాలాల్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ ఇస్లావత్ నామ నాయక్, టేకులపల్లి సర్పంచ్ బోడ బాలు ల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. అనంతరం భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాల నడుమ మహాభోగ్ బండారో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ ఇస్లావత్ నామ నాయక్ మాట్లాడుతూ బంజారా సమాజం ఆయనను ఆధ్యాత్మిక గురువుగా గౌరవిస్తారు. మూఢ నమ్మకాలను తొలగించి వారి జీవన విధానాలలో సంస్కరణలు తీసుకువచ్చిన గొప్ప సంఘ సంస్కర్త, సంత్ సేవాలాల్, శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ గారి 287వ జయంతి సందర్భంగా వ్యాసము సంత్ శిరోమణి సేవాలాల్ మహారాజ్ బంజారాలను మంచి మార్గంలో నడిపించడానికి కృషి చేసి,ఆయన భక్తి, ప్రబోధనల ద్వారా బంజారా సమాజాన్ని చైతన్య పరిచి, దిశా నిర్దేశం చేసిన యుగ పురుషుడు,ధర్మ పరిరక్షకుడు,ఆధ్యాత్మిక గురువు అని అన్నారు.ఈ సంత శ్రీ సేవాలాల్ జయంతి సందర్భంగా సేవాలాల్ మహారాజ్ ఆలయం నుండి బోడు క్రాస్ రోడ్ వరకు సేవాలాల్ సేన జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ, మహా ర్యాలీ నిర్వహించడం జరిగింది.ర్యాలీ అనంతరం మహా బొగ్ బండారో కార్యక్రమం జరిగింది. అనంతరం మహా అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంత్ శ్రీ సేవలాల్ మహారాజ్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ ఇస్లావత్ నామా నాయక్, సేవలాల్ టెంపుల్ చైర్మన్ ఇస్లావత్ సాయి కృష్ణ, పిఏసిఎస్ మాజీ చైర్మన్ లక్కినేని సురేందర్ రావు, గోలియా తండా సర్పంచ్ నాకా నాయక్, భూక్యా కస్నా నాయక్, మోతిలాల్ నాయక్, మూడ్ సంజయ్, బానోత్ శంకర్, భూక్యా శంకర్ నాయక్, ఇస్లావత్ వినోద్ రైనా,బానోత్ రవి తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ పోటీలు

**ఇల్లందు, ఫిబ్రవరి 15, ప్రజాజ్యోతి:** మహాశివరాత్రిని పురస్కరించుకొని వీరభద్ర స్వామి ఆలయ సహకారంతో మామిడి గుండాల పెద్దలు, యూత్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం వరంగల్ జిల్లాల స్థాయి వాలీబాల్ పోటీలను ఆదివారం సర్పంచ్ ఎట్టి రమణ వీరభద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఫిబ్రవరి 15 నుండి 17 వరకు ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల వాలీబాల్ పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. వాలీబాల్ పోటీలకు రూ. 300 ఎంట్రీ ఫీజు ఉంటుందని, పోటీలలో గెలుపొందిన జట్టుకు మొదటి బహుమతిగా రూ. 12వేలు, షీల్డ్, ద్వితీయ బహుమతిగా రూ. 10వేలు, షీల్డ్, తృతీయ బహుమతిగా రూ. 8వేలు, షీల్డ్, 4వ బహుమతి రూ. 6 వేలు, షీల్డ్, 5వ బహుమతి రూ. 4వేలు, షీల్డ్, 6వ బహుమతి రూ. 2 వేలు, షీల్డ్ అందజేయడం జరుగుతుందని తెలిపారు.

## ఈ నెల 17వ తేదీ పుస్తక ప్రియుల పాదయాత్ర

**టేకులపల్లి,ఫిబ్రవరి15,ప్రజాజ్యోతి :** టేకులపల్లి గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీన పుస్తక ప్రియుల పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు గ్రంథపాలకుడు ఆర్.నాగన్న ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టేకులపల్లి ఎమ్మార్వో ఆఫీస్ నుంచి టేకులపల్లి బోడు సెంటర్ వరకు ఉదయం 10 గంటలకు నిర్వహించే పుస్తక ప్రియుల పాదయాత్రకు అధికారులు, ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు అధిక అధిక సంఖ్యలో పాల్గొనాలని గ్రంథపాలకుడు ఆర్.నాగన్న కోరారు.

## వైభవంగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం

- **మహా అన్నదాన కార్యక్రమం...**





**బూర్గంపహాడ్ ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రంలో శ్రీ శ్రీ శ్రీ గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయములో స్థానిక మండల విశ్వబ్రాహ్మణ సంఘం వారి ఆధ్వర్యంలో బుధవారం శ్రీ శ్రీ శ్రీ గోవింద మాంబా సమేత పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి వారి కళ్యాణం ప్రతి ఏటా మాదిరిగా ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా నిర్వహించారు. ఉదయం స్వామి వారికి అభిషేకాలు నిర్వహించారు. భక్తులు స్వామి వారి దర్శనార్థం బారులు తీరారు. సామూహిక అభిషేకాల అనంతరం అశేష భక్త జనుల నడుమ స్వామి వారికి మధ్యాహ్నం 12:30 గంటలకు అభిజిత్ లగ్నంలో యలబాక నరసింహాచారి ఝాన్సి దంపతులచే పురోహితులు స్వామి వారి కళ్యాణం శాస్త్రోక్తంగా జరిపించారు. మండలంలోని భక్తుల సహాయ సహకారాలతో, విశ్వబ్రాహ్మణుల ఆధ్వర్యంలో శ్రీ గోవింద మాంబా సమేత వీరబ్రహ్మేంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తి శ్రద్ధలతో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం పట్టణ పురవీధులలో మేళతాళాలతో మంగళ వాయిద్యాలతో స్వామి వారి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రమంలో ఆలయ ధర్మకర్త కనసాని కృష్ణమాచారి మాట్లాడుతూ భూత, భవిష్యత్, వర్తమాన కాలజ్ఞానాన్ని రచించిన కలియుగ దైవము వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆశీస్సులు అందరికి ఉండాలని, అందరికీ స్వామివారి కృపా కటాక్షాలు కలగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ సారపక సర్పంచ్ గుగులోత్ కిషోర్ శివరాం నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్, మాజీ ఎంపీపీ కైపు రోసి రెడ్డి, మాజీ సర్పంచ్ జక్కం సుబ్రహ్మణ్యం, మాజీ సర్పంచ్ జక్కం బలరాం, బొల్లు సాంబ, కాకర్ల ప్రతాప్, విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు, డాక్టర్ లక్కోజు విష్ణు వర్ధన్, పాత్రికేయులు కందుకూరి శ్రీనివాసాచారి, లాయర్ రామచంద్రయ్య, డాక్టర్ కడార్ల కృష్ణ, కదార్ల శ్రీనివాస్, బెజ్జంకి కనకాచారి, గోకవరపు లక్ష్మీనారాయణ, కనసాని మాధవాచార్యులు, ఆలయ అర్చకులు కనసాని కోటేశ్వర చారి, కొడపాక సత్యనారాయణ, పోతోజు కొండయ్య, మహిసాక్షి వీర బ్రహ్మచారి, బొద్దోజు ఉమామహేశ్వరరావు, గ్రామ విశ్వబ్రాహ్మలు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

# శివోహం.. భజేహం







- **ఓం నమశ్శివాయ మంత్రంతో మార్మోగిన ఆలయాలు**
- **పరమశివునికి... పంచామృత అభిషేకాలు**



**అశ్వారావుపేట, ఫిబ్రవరి 15, ప్రజాజ్యోతి:** శివనామస్మరణతో శైవ ఆలయాలు మార్మోగాయి. నియోజకవర్గ వ్యాప్తంగా మహాశివరాత్రి సందర్భంగా వేకువ జాము నుంచే పరమ శివునకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అన్ని శివాలయాలలో ఓం నమశ్శివాయ నామం ధ్వనించింది. పట్టణంలోని కోనేటిబజార్ లో అన్నపూర్ణ దేవి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం. శ్రీ షిర్డీ సాయి బాబా మందిర ఆవరణలోని పార్వతి సమేత సోమలింగేశ్వర స్వామి ఆలయం, కన్యకా పరమేశ్వరి ఆలయంలోని శివాలయం, మామిళ్ల వారి గూడెం లోని పురాతన శివాలయం వినాయకపురం లోని కాశీవిశ్వేశ్వర ఆలయం ఆలయాలలో భక్తులు స్వామివారికి తెల్లవారు జామునుండే ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ పార్వతి సమేత సోమ లింగేశ్వరస్వామి ఆలయంలో వేదపండితులు మోహన్ శర్మ ఆధ్వర్యంలో శివకళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్ శర్మ మాట్లాడుతూ ప్రతి నెలా మాసశివరాత్రి వస్తుందని పరమ శివుడు భూమి మీద లింగ రూపంలో అవతరించిన రోజు మహాశివరాత్రి అని పర్వదిన విశిష్టతను భక్తులకు వివరించారు. భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు ఆలయాలకు వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# సర్వం... శివోహం

- **భక్తజన సందోహంతో కిటకిటలాడిన శైవ క్షేత్రాలు**





**చర్ల, ఫిబ్రవరి 15(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో ఆదివారం మహాశివరాత్రి సందర్భంగా మండలంలో శైవ క్షేత్రాలు భక్తజన సందోహంతో పోటెత్తాయి. చర్ల మండల కేంద్రంలోని గాంధీ బొమ్మ సెంటర్లోని శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి వారి దేవాలయం, చిన్న ఇంద్రకీలాద్రి దేవాలయం, తెగడ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయం, త్రికూట దేవాలయాలలో మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజ కైంకర్యాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చర్ల గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి వారి దేవాలయం కి మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని తెల్లవారుజామున నాలుగు గంటల నుండి భక్తులు ఆలయాలకు చేరుకున్నారు క్రమక్రమంగా భక్తుల రద్దీ పెరుగుతూ ఉమా రామలింగేశ్వర స్వామి వారి దేవాలయం భక్తజన సందోహంతో కిటకిటలాడింది. ఆలయ కమిటీ వారు మహాశివరాత్రి సందర్భంగా ఉదయం నాలుగు గంటల నుండి మహా శివునికి రుద్రాభిషేకాలు అర్చనలు వివిధ రకాలైన పూజా కైంకర్యాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ మహా శివరాత్రి పర్వదినమున భక్త జనం కైలాసనాధుని దర్శించటానికి బారులు తీరి ఆ మహా శివుని అనుగ్రహానికి పాత్రులు కావాలని ఆలయం భక్తులతో నిండిపోయింది. ఆలయానికి విచ్చేసిన భక్తులందరూ శివనామ స్మరణతో మారుమ్రోగగా భక్తి పారవశ్యంలో మునిగి కైలాసనాధుని ఆశీస్సుల కోసం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి వారి దేవాలయ కమి టీ వారు శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పూజలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని లింగోద్భవ సమయాన ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆలయంలో నిర్వహిస్తున్నామని తదనంతరం ఆ దేవదేవుని శివపార్వతుల కళ్యాణ మహోత్సవం జరపబడుతున్నదని తెలియజేశారు. సాయంత్రం వేళ ఉమా రామలింగేశ్వర స్వామి వారు గ్రామ సందర్శనార్థం విచ్చేయుచున్నారని ఈ మహా శివరాత్రి పర్వదినమున శ్రీ ఉమా రా మలింగేశ్వర స్వామి వారి దేవాలయంలో నిర్వహిస్తున్న పూజా కార్యక్రమాలకి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆ కైలాసనాధుని ఆశీస్సులు పొంది వారి కరుణాకటాక్షాలు పొందావలసిందిగా కోరారు.

